# నవభూమి

## నల్లగొండ అనుబంధం

03 డిసెంబర్,2024 మంగళవారం పేజీలు:2

www.epaper.navabhoomi.in




### మోడి ఒకే దేశం- ఒకే ఎన్నికతో ప్రజాస్వామ్యం,

# లౌకికవాదం నాశనం

- అగ్రిస్టాక్‌తో రైతులు కూలీలుగా మారే అవకాశం
- పోరాటాలతోనే ప్రభుత్వాలకు బుద్ధి
- సీపీఎం పొలిట్ బ్యూరోసభ్యుడు రాఘవులు




**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 2:-** ప్రధాని మోడీ ఒకే దేశం ఒకే ఎన్నికలతో ప్రజాస్వామ్యం, లౌకికవాదం నాశనమవుతాయని నియంతృత్వం రాజ్యమేలుతుంది సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎంపి బివి రాఘవులు అన్నారు. నల్లగొండ జిల్లా సీపీఎం 21వ మహాసభల సందర్భంగా సోమవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఎన్ఎస్పీ క్యాంపు రాజీవ్ స్టేడియంలో జరిగిన బహిరంగసభలో రాఘవులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి పార్లమెంటు వరకు ఒకే సారి ఎన్నికలు అసాధ్యమని అయినా మోడీ దుస్సాహసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. అదేవిధంగా ప్రాంతీయ పార్టీలు కనుమరుగవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. దేశ సంపదను కొల్లగొట్టి పది మంది కార్పోరేట్లకు కోట్లాది రూపాయలను అప్పనంగా అప్పజెప్తున్నాడని, ప్రజలకు మాత్రం పేదరికం వచ్చేలా విధానాలను అనుసరిస్తున్నారని ధ్వజమెత్తారు. రైతు చట్టాలను రద్దు పన్నారని ధ్వజమెత్తారు. గతంలో ఢిల్లీలో రైతులు ఉద్యమం చేపట్టగా మోడి వెనక్కి తగ్గారని, ఆ సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు మరోమారు రైతులు ఢిల్లీ బాట పడుతున్నారని చెప్పారు. రైతులకు కనీసం గిట్టుబాటు ధర చట్టం తేవాలని, సంక్షోభం నుంచి వ్యవసాయాన్ని కాపాడాలని, ఢిల్లీ ఆందోళనలో అమరులైన రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ఆ సమయంలో రైతులపై పెట్టిన అక్రమకేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మోడి విధానాల వల్ల రైతులు దివాలా తీస్తున్నారని, అప్పులు, ఆత్మహత్యలు పెరిగి గ్రామాలను వదిలి పట్టణాలకు వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కష్టార్జితంతోనే అంబాని తన కొడుకు పెళ్లికి రూ.4వేల కోట్లు ఖర్చు పెట్టాడని విమర్శించారు. విద్యుత్ భారాలను పేదలపై మోపేందుకు గతంలో అదాని తెలంగాణాకు రూ.2029కోట్లు, ఆంధ్రాకు రూ.1750కోట్లు లంచంగా ఇచ్చాడని ఆరోపించారు. రూ.2 యూనిట్‌కు దొరికే విద్యుత్ రూ.2.49 పెట్టి జగన్ ఒప్పందం చేసుకన్నాడని, అందుకే ఆ ఒప్పందం చేసుకున్నాడని ఆరోపించారు. దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ నిజాయితీగా లేదని, సీపీఎం మాత్రమే పేదల కోసం నిజాయితీగా పనిచేస్తుందన్నారు. రాబోయే కాలంలో మోడి ప్రభుత్వం భూములను కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పేందుకు అగ్రిస్టాట్ పథకాన్ని తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నాడని, దీని ద్వారా రైతు ఐడీ కార్డుతో భూమికి అనుసంధానం చేసి కంప్యూటీకరణ చేసి కొనుగోలు, అమ్మకాలు సులువుగా జరిగేందుకు వెసులుబాటు కల్పిస్తున్నారని అన్నారు. దానివల్ల బలహీన రైతులకు మేలు ఆశచూపి ఆ భూములను లాక్కొనే ప్రయత్నం చేస్తున్నాడని, దీంతో భవిష్యత్తులో రైతులు కూలీలుగా మారే ప్రయత్నం చేస్తుందన్నారు.రాష్ట్రాలకు హక్కులు లేకుండా మోడి కొత్త చట్టాలు తీసుకొస్తున్నారని, దాని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపాలిటీలుగా మారే ప్రమాదం ఉందన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం ద్వారా స్థానిక సంస్థలు నిర్వీర్యం కావడంతోపాటు ప్రాంతీయ పార్టీలు కనుమరగవుతాయని గుర్తు చేశారు. ఆ సమయంలో లౌకికవాదం, సామ్యవాదం, ఫెడరలిజం ఖూనీ అవుతుందన్నారు. వాటిని రక్షించుకునేందుకు సీపీఎం ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధమవుతుందన్నారు. ప్రజలు తిరగబడితే ప్రభుత్వాల మనుగడ కష్టమని, ఇటీవల శ్రీలంక, నేపాల్‌లో జరిగిన పరిణామాలే ఉదాహరణ అన్నారు. లగచర్లలో ఫార్మాకంపెనీ రద్దు కమ్యూనిస్టులు ముందుండి పోరాడడం వల్లనే సాధ్యమైందని గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాలు నిర్వహించి బలమైన శక్తిగా ఎదుగుతామని, ఎర్రజెండాకు పూర్వ వైభవం తేవాలని పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ లో ఆదివాసీలు ముస్లింలకు తగాదాలు బిజేపి పెడతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు అన్నారు. మత విద్వేషాలు పెంచడమే లక్ష్యంగా బిజెపి పని చేస్తున్నదని అప్రమత్తంగా ఉండాలన్నారు, బిజెపి కి వ్యతీరేకంగా ఎపిలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, తెలంగాణలో రేవంత్ రెడ్డి? కెసిఆర్ పల్లెత్తు మాట మాట్లాడారని ఆయన తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ ఒక్కటి అమలు చేయడం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజి ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. మోడీ వంద సార్లు ధరలు పెంచారు, వంద సార్లు అబద్ధాలాడారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డికి తెలిపారన్నారు. జిల్లా 21వ మహాసభసందర్భంగా 21 బతుకమ్మలతో సభావేదికపై మేళతాళాలతో వచ్చిసమర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, సయ్యద్ హాసం, కందాల ప్రమీల, ప్రభావతి, నాగార్జున, లక్ష్మీనారాయణ, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, బండా శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



### మిర్యాలగూడలో సిపిఎం ఆధ్వర్యంలో

# భారీ ర్యాలీ



**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 2:-** మిర్యాలగూడలో పట్టణంలో సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నాయకత్వంలో సిపిఎం జిల్లా 21వ మహాసభల్లో భాగంగా సోమవారం బహిరంగ సభ జరుగుతున్న సందర్భంగా హనుమాన్ పేట చౌరస్తా నుంచి ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ గాంధీ స్టేడియంలోని బహిరంగసభ ప్రాంగణం వరకు సిపిఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. డప్పు, కోలాట కళాకారుల ప్రదర్శనతో ఆటపాటలతో మధ్య ర్యాలీ బహిరంగసభ ప్రాంగణానికి చేరుకుంది.జిల్లా నలుమూలల నుండి అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చారు. ర్యాలీలో సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, సిపిఎం వేములపల్లి మండల సీనియర్ నాయకులు పరశురాములు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు అంజాద్, రవినాయక్, సిపిఎం టూ టౌన్ సహాయ కార్యదర్శి అయూబ్, శశిధర్రెడ్డి, జగదీష్ చంద్ర, మంగారెడ్డి, వీరాచారి, వాడపల్లి రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమేష్ ఖమ్మంపాటి శంకర్, సైదా నాయక్, నాయకులు రొండి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కవితను కలిసిన పట్టణ బిఆర్ఎస్ నాయకులు

### కవితకు రాట్నాన్ని బహూకరిస్తున్న యువజన నాయకులు చింతకింది కిరణ్




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 02** సోమవారం పట్టణ అనికి చెందిన బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు చింతకింది కిరణ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా చేనేత సమస్యలపై శాసనమండలి విన్నవించాల్సిందిగా ఆమెకు వినతి అందించారు .అనంతరం ఆమెని చేనేత శాలువాలతో కప్పి చేనేత రాట్నాన్ని ఆమెకు బహూకరించారు. వీరితోపాటు మాజీ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు మంగళపల్లి శ్రీహరి, యువజన నాయకులు కటకం శ్యామ్ సుందర్, సిద్దుల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## అల్పసంఖ్యాకవర్గం బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అమిత్

**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 2:-** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ మైనారిటీ బాలికల గురుకులంను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, డిఎస్పి కె.రాజశేఖర్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంట గదులు వండిన అన్నం, కూరలను పరిశీలించారు. విద్యార్థినిల రీడింగ్ రూంలు, డైనింగ్ హాల్, రెస్ట్ రూంలు తనిఖీ చేశారు. పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు కోరారు. మెనూ ప్రకారం ఆహారమందించాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఒక విద్యార్థిపై రూ. 1.25లక్షలు ఏటా ఖర్చు చేస్తుందని, ఏవైనాప్ లోపాలు జరిగితే తమకు తెలియ జేయాలన వారు తెలిపారు. అస్వస్థతకు గురైతే 108కు, అవాంచనీయ సంఘటనలు జరిగితే 100కు ఫోన్ చేయాలని కోరారు. వారి వెంట తహసీల్దార్ ఎన్. హరిబాబు, ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్, ప్రిన్సిపాల్ గా ఉంది ప్రిన్సిపాల్ ఇందిరా, వార్డెన్ షహనాజ్ లున్నారు.








### తక్షణమే రైతులకు న్యాయం చేసి

# ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ డిసెంబర్ 2:-**దామరచర్ల మండలంలో పనులు మధ్యలో నిలిచిపోయిన దామరచర్ల మండల కొండ్రపోల్ -కేశవాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సోమవారం ఇరిగేషన్ అధికారులు, గ్రామస్థులు, రైతులతో కలసి ప్రాజెక్టును పరిశీలించారు.అనంతరం కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ మూడు సంవత్సరాలు అవుతున్నా కూడా నష్ట పోయిన రైతులకు ఎందుకు నష్టపరిహారం చెల్లించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మరో సంవత్సరం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.బిల్లుల విషయంలో ఏదైనా ఆలస్యం అయితే సంబంధిత ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్రెడ్డితో మాట్లాడతాం కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు ఆపకూడదని అన్నారు. అదేవిధంగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ఎంత వరకు పూర్తయింది ఇంకా ఎంత వరకు ఉంది అనే ప్రాజెక్టు పూర్తి వివరాల అందించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, డి.స్కైల్యాబ్ నాయక్? డి.రవితేజానాయక్, కౌన్సిలర్ రవినాయక్, నీటిపారుదల శాఖ అధికారులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

### మోడి ఒకే దేశం- ఒకే ఎన్నికతో ప్రజాస్వామ్యం,

# లౌకికవాదం నాశనం







